01ATP09.qxd:01ATP09.qxd 10/09/22 11:33 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 10 సెప్టెంబర్ 2022 పేజీలు : 04

- రైతులు అఖిల పక్ష పార్టీలతో కమిటీ ఏర్పాటు
- రైతుల తరపున పోరాటం చేస్తాం
- ఉమ్మడి అనంతపురంజిల్లా తేదేపా ఇన్‌చార్జ్ బిటి నాయుడు
- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి

ప్రభుత్వ మెడలు వంచి రైతులకు భూములు ఇప్పిస్తాం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పెనుకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను ప్రభుత్వ మెడలు వంచి రైతులకు ఇప్పిస్తామని ఉమ్మడి అనంతపురంజిల్లా తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ బిటి నాయుడు, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ ఉమ్మడి జిల్లా సమన్వయ కమిటీ పెనుకొండ పట్టణం ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేపాక్షి నాలెడ్జ్ అభివృద్ధి చేస్తామని, రైతుల దగ్గర భూములు తీసుకుని రైతులకు అన్యాయం చేశారన్నారు. రైతుల నుంచి అన్యాయంగా భూములు లేపాక్షి నాలెడ్జ్ సంస్థ తీసుకుంటే హిందూ సంస్థ ఆ భూములపై అప్పు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల భూములు రైతులకేతిరిగిఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతుల భూములను తిరిగి ఇప్పించేందుకు రైతుతో కలిసి పోరాటాలు చేస్తామన్నారు. అదే విధంగా రైతులతోపాటు అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని రైతుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. సుప్రీం కోర్టులలో పిటీషన్లు వేస్తామని వారన్నారు. రైతుల భూములు వారికి దక్కేవరకు పోరాటాలు ఆగవని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలుకందికుంట వెంకట ప్రసాద్, ప్రభాకర్ చౌదరి, ఈరన్న,ఉన్నంహణుమంతరాయ చౌదరి, అంబికా లక్ష్మీనారాయణ, శ్రీధర్‌చౌదరి, పూలనాగ రాజు, కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, కమతం కాటమయ్య, రామమోహన్‌చౌదరి, బుగ్గయ్యచౌద రి, ఆదినారాయణ, వెంకటశివుడు యాదవ్, కొల్ల కుంట అంజినప్ప, సవితమ్మ, రామాంజినమ్మ, శ్రీనివాసమూర్తి, జెఎల్ మురళీ, గంగులకుంట రమణ, వడ్డే వెంకట్, గాండ్ల విశాలాక్షి, పాండు రంగప్పప, పోతులయ్య, గౌస్, రొద్దం నరసింహులు, చిన్నప్పయ్య, రామకృష్ణ, కృష్ణమూర్తి, రంగారెడ్డి, స్థానిక నాయకులు మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య, రఘువీరా చౌదరి, రామలింగ భూములు కోల్పోయిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు అట్టడుగు ప్రజలకు అందేలా చూడండి

- జాతీయ సంచార జాతుల కమీషన్ సబ్యుడు తుర్క నరసింహ

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ సంచార జాతుల కమీషన్ సభ్యులు తుర్క నరసింహా, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త ప్రతినిధి:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు స్థాయి ప్రజలకు అందేలా చూడాలని జాతీయ సంచార జాతుల కమీషన్ సభ్యుడు తుర్క నరసింహ అధికారులకు సూచించారు. శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాడిన తరువాత తొలిసారిగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.బసంత్‌కుమార్‌తో కలసి సంచార జాతుల స్థితి గతులపై ఆయన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, సంక్షేమం, పోలీస్, విద్య, వైద్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఇఓ మీనాక్షి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్‌లతో పాటు సంబంధిత శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ సంచార జాతుల కమీషన్ సభ్యుడు తుర్క నరసింహ మాట్లాడుతూ, విద్య, వైద్యం, ఉపాధి అనేవి అట్టడుగు స్థాయి ప్రజలకు అందినప్పుడు దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. శ్రీసత్యసాయి బాబా జన్మస్థలమైన ఈ ప్రాంతంలో ఎందరో మహనీయులు మానవత్వం గురించి తెలియజేశారని, నరేంద్ర మోడి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సంచార జాతుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేసి వారి స్థితి గతులు, జీవన అలవాట్లపై నివేదికకు చర్యలు తీసుకుంటున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాల పేరిట అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆంగ్లబోధన, జగనన్న అమ్మ ఒడి, సెంట్రల్ సిలబస్, నిరుపేద పిల్లల కోసం ప్రవేశ పెట్టిన ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ దేశంలోనే అమోఘమన్నారు. అలాగే దివంగత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అద్భుత పథకాలను ప్రవేశపెట్టారని, ఆయన మన మధ్యలేకపోయినా ఆయన పథకాలలో సజీవంగా ఉన్నారన్నారు. సంచార జాతుల పిల్లలందరూ రాబోయే రోజులలో ఉన్నత విద్యను అవలీలగా అందుకోవాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమన్నారు. ఆ పిల్లల చదువులు గొప్ప మానవ సంపదగా మారి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేసేందుకు దోహదపడతాయని, అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం, సైన్స్, గణితం, రసాయన శాస్త్రం, సోషియల్ తదితర సబ్జెక్టులలో విద్యార్థులకు ఎలాంటి బోధన ఉండాలి. ఎలా ఉంటే బాగుంటుంది, అట్టడుగు వర్గాల పిల్లలు యూపిఎస్‌సి నిర్వహించే ఐఎఎస్, ఐపిఎస్ లాంటి పరీక్షల్లో పోటీపడి తమ లక్ష్యం నెరవేర్చుకునేల ఉపాధ్యాయులు, విద్యార్థులకు చక్కగా అర్థమయ్యేలా బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారిణి నిర్మల జ్యోతి, గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రావు, ఫారెస్ట్ అధికారి వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, జిల్లాలోని వివిధ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రెండవ సారి కూడా ముఖ్యమంత్రి జగనే

- నియోజకవర్గంలో 4 వేల కోట్లతో అభివృద్ధి పనులు - టిడిపి అధికారంలోకి రావడం పగటి కలే...-ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువురూరల్,సెప్టెంబర్ 09, ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రెండవ సారి కూడా ముఖ్యమంత్రి కావడం ఖాయమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి, వంగంపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలో ఎమ్మెల్యే దుద్దుకుంటకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటా ఎమ్మెల్యే తిరుగుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యమని, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలో 4 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని, రోడ్లు, ఇరిగేషన్, ఎన్‌హెచ్ 342 ఆరు వరుసల రోడ్డు పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఆరువరుసల రోడ్లకు 1750 కోట్లతో మొదటి విడత టెండర్లు పిలవడం జరిగిందని, నల్లమాడ, ఓడిసి, మీదుగా కోడూరు తోపు వరకు పనులకు త్వరలో శ్రీకారం చుడతామన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులకు నీరు ఇవ్వడం జరిగిందని, ప్రతి గ్రామంలోను రైతులు వంట పొలాలతో కళకళాడుతున్నాయన్నారు. ఏ ప్రాంతంలో బోరు వేసినా 100 అడుగుల లోపే నీరు పడుతున్నాయని, దీంతో రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. గత టిడిపి హయాంలో అభివృద్ధి చేసిది శూన్యమని, ప్రభుత్వ పథకాలు అందక ప్రజలు విసిగి పోయారన్నారు. అయితే పార్టీలకు, కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ఏకైక ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఏ ఇంటి తలుపు తట్టినా ప్రభుత్వ పథకాలు అందని ఇళ్ళు ఒకటీ కనిపించదని, ఇంతకంటే అభివృద్ధి ఏ ముఖ్యమంత్రి చేయగలుగుతారని, విద్యా, వైద్యం, పింఛన్లు, చేయూత వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఇళ్ళు లేని ప్రతి పేద వాడికి జగనన్న కాలనీల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థలంతో పాటు ఇళ్ళ నిర్మాణ పథకాన్ని ఇచ్చి ప్రతి పేదవాడికి గూడు కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేనని దుద్దుకుంట తెలిపారు. ఇంతటి అభివృద్ధి మరే ప్రభుత్వంలోను జరగలేదని, టిడిపి అధికారంలోకి వస్తుందని, ఆ పార్టీ నాయకులు పగటి కలలు కంటున్నారని, అవి కలగానే మిగిలిపోతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డి, ఎంపిడిఓ రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుతాల రమణారెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు ప్రమీలా శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, సంజీవరాయుడు, నరేంద్ర రెడ్డి, పాటిల్ హరిత, రాధ నాగరాజు, ఎంపిటిసిలు సాంబశివారెడ్డి, గోడ్డాల్ రఫి, ఉపాధ్యక్షులు దండగ సరళ, వాల్మీకి పాదయాత్ర శంకర్, టౌన్ కన్వీనర్ ముద్దల భాస్కర్, షాన్‌షేట్, ఎల్లప్ప, పేయింటర్ కేశవ, గిరి, సుబ్బారావు, అంగడి సత్తి, బుల్లెట్ మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్న దృశ్యం

అట్టహాసంగా టిడిపి అసమ్మతివర్గనేతల నాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

-ఇన్‌చార్జిని మార్చాలని కరాఖండిగా అధిష్టాన కమిటీ వద్ద ఫిర్యాదు చేశాం

-టిక్కెట్టు రేసులో ఉన్న స్థానిక నాయకుల్లో ఒకరికి టిక్కెట్టు ఇస్తే గెలిపించుకుంటాము.

టిడిపి కార్యకర్తల అత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అసమ్మతివర్గ నేతలు, సమావేశానికి హాజరైన వివిధ మండలాల నాయకులు-కార్యకర్తలు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో ఇన్‌చార్జి ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం వర్గానికి జరుగుతున్న వర్గ పోరాటంను పరిష్కరించేందుకు ఇటీవల విజయవాడలో ఇరువర్గాల ముఖ్యనాయకులతో అధిష్టానం నియమించిన ఫోర్‌మెన్ కమిటీ ముందు పంచాయతీ జరిగిన నేపథ్యంలో అసలు విషయాలు కార్యకర్తలకు వివరించాలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గ టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్మాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు ఉపాధ్యక్షులు, మున్సిపల్ మాజీ చైర్మన్ వ్యాఖ్యాతగా వ్యవహరించి ప్రసంగిస్తూ ఫోర్‌మెన్ కమిటీలో ఏం జరిగిందనే విషయాలపై కార్యకర్తలు అసక్తిగా ఎదురు చూస్తున్నారని, ఉమా వర్గం తమకే మద్దతు పలకారని బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసుకున్నారని సోషియల్‌మీడియాలో హల్‌చల్ సాగిన నేపథ్యంలో అయోమయంలో ఉన్న కార్యకర్తలకు అసలునిజాలు వెల్లడించేందుకే ఈ అత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పార్టీ కోసం -ప్రజల కోసం పనిచేసాము:హనుమంతరాయచౌదరి

కళ్యాణదుర్గం ఎస్‌సి నియోజకవర్గంగా ఉన్నపుడు అందరితో కలసి పార్టీఎవరికి టిక్కెట్టు ఇచ్చినా గెలిపించుకున్నామని, 56వేల మెజారిటీ కూడా సాధించిన సందర్భం ఉందన్నారు. అప్పట్లో ఎన్నికల కోసం పార్టీ ఇచ్చిన నిదులు మిగిలిపోతే అ నిధులతో పార్టీ కార్యాలయాన్ని కొన్నామన్నారు. అప ్పట్లో రూ.20ల అస్తి నేడు కోటి రూపాయల విలువ చేస్తుందన్నారు. కాగా ఓటరు కార్డు-అధార్‌కార్డు అనుసంధానం కార్యక్రమాన్ని అందరు కలసి కట్టుగా నిర్వహించేందుకు కృషి జరగాలని సూచించారు.

ఇన్‌చార్జిని మార్చేదాకా పోరాడుతాము: రామ్మోహన్‌చౌదరి

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఏం జరుగుతోంది, ఎందుకు నాయకుల మద్య విభేదాలు ఉన్నాయనే అంశాలతో పాటు ఏ వర్గం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అనే అంశాలపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన సమాచారం ఉందని తెలిపారు.కుప్పంలో అన్న క్యాంటీను ధ్వంసం చేస్తే ఉమావర్గం అంభేద్కర్ విగ్రహం వద్ద ఎంత మంది కార్యకర్తలు పాల్గొన్నారు, సీనియర్ నాయకుల అధ్వర్యంలో ఎంత మంది పాల్గొన్నారు.ఎవరి బలం ఎంతుందనే అంశాలపై అధిష్టానానికి అవగాహన ఉందన్నారు.2019లో దివాకర్‌రెడ్డి కారణంగానే కళ్యాణదుర్గం, శింగనమల అభ్యర్థులను మార్చే ప్రయత్నంలో ఉమామహేశ్వర్‌కు టిక్కెట్టు పొరపాటుగా వచ్చిందని గుర్తు చేసారు. అ పొరపాటును సరిదిద్దుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు కాలానుగుణంగా మార్పులు సహజమేనని పార్టీ మాత్రమే శాశ్వితమన్నారు. ఇన్‌చార్జి పదవిలో ఉన్న ఉమామహేశ్వరనాయుడు సీనియర్ నాయకులందరినీ విభేధించి ఎన్నికల్లో ఎలా గెలుస్తావని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గంలో పార్టీని రక్షించుకోవాలంటే వెంటనే ఇన్‌చార్జిని మార్చాలని, ఎన్నికల సమయంలో ఎవరికి టెక్కెట్టు ఇచ్చినా గెలిపించుకుంటామని అధిష్టానానికి వివరించామన్నారు. వారం రోజుల్లోనే మరోసారి చంద్రబాబు వద్దకు రావాలని పిలుపు వస్తుందని, ఇన్‌చారి ్జని మార్పు జరుగుతుందని భరోసా ఇచ్చారు.

హనుమంతరాయచౌదరిని విభేదించా- ఉమాకు మద్దతునిచ్చి తప్పు చేశా:మల్లికార్జున చౌదరి

తెలుగుదేశం పార్టీ కోసం 30 సంవత్సరాలుగా నిజాయితీగా పనిచేసామని, అయితే హనుమంత రాయచౌదరి ఉన్నతికి పనిచేసినా అయన ఎమ్మెల్యే అయిన తరువాత విభేధించాల్సి వచ్చిందని, ఉమామహేశ్వరనాయుడుకకు మద్దతు ఇచ్చిన మాట వాస్తవమన్నారు.పార్టీ కార్యక్రమాలపై పార్టీ నుండి వచ్చిన సమాచారాన్ని తమకు తెలిపకుండా, సీనియర్లను కాదని నిర్ణయాలు చేసుకోవడమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము సూచించిన ఒకరిద్దరు కార్యకర్తలకు టిక్కెట్టు ఇవ్వకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో గౌరవంకోసం కార్యకర్తలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇన్‌చార్జి ఏకపక్షనిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని, అయను వెంటనే తొలగించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.తాను చేసిన పొరపాట్లకు క్షమాపణ కోరుతున్నట్లు పేర్కొన్నారు.

కార్యకర్తల మనోభావాలను గౌరవించకపోతే తిరుగుబాటుకైనా సిద్దం:లక్ష్మినారాయణ

విజయవాడలో ఇన్‌చారి ్జ వ్యవహారంపై ఫోర్‌మెన్ కమిటీ ముందు తమ వాదనలు గట్టిగా వినిపించామని, ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడును కొనసాగిస్తే కళ్యాణదుర్గంలో పార్టీకి తీరని నష్టం కలుగుతుందని, పార్టీ కోసం 30సం॥రాలు పనిచేసిన వారికి కూడా లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నతీరును వివరించామన్నారు. గతంలో ఎన్నికల సమయంలో దివాకర్‌రెడ్డి, సుజనాచౌదరిల కారణంగా ఉమామహేశ్వర నాయుడుకు టిక్కెట్లు వచ్చిందని అదే నేడు పార్టీకి నష్టం కల్గిస్తోందన్నారు. పార్టీ కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీ అధిష్టానం ఇన్‌చార్జిను మార్చకపోతే తిరుగుబాటు చేసేందుకు కూడా వెనుకాడేది లేదన్నారు.

క్యాడర్‌ను రక్షించుకోవాలంటే స్థానికులకే అవకాశం కల్పించాలి:మారుతిచౌదరి

గ్రామాల్లో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా పోలీస్ స్టేషన్లకు, తహసిల్దార్ కార్యాలయాలకు స్థానిక నాయకులు వెళ్లి అండగా నిలువాల్సిన అవసరం ఉందని, గ్రామాల్లో గ్రూపులను ప్రోత్సహిస్తే గ్రామాల్లో కార్యకర్తలకు రక్షణ ఉండదని, అలాంటి పరిస్థితులను ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు కల్పిస్తున్నారన్నారు. అందుకే క్యాడర్‌ను రక్షించుకోవాలంటే స్థానిక సీనియర్ నాయకులే టిక్కెట్టు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఇన్‌చార్జి ్జ హోదాలో ఉండి కూడా తాను ఇన్‌చార్జినని, తనకే టిక్కెట్టంటూ ఎందుకు ఉలికిపడుతూ ప్రచారం చేసుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. గ్రామాల్లో గ్రూపులను ప్రోత్సహించి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే నాయకుల వల్ల పార్టీకి నష్టం కలుగుతుందనేది అధిష్టానం గుర్తించాలన్నారు.

ఇదిలా ఉండగా ఈ సమావేశంలో మాజీ ఎంపిపి గోళ్ల వెంకటేశులు మాట్లాడుతూ టిక్కెట్టు అశిస్తున్న నలుగురు సీనియర్లు కూడబలుకుకుని ఎవరో ఒకరు అభ్యర్థిగా నిర్ణయించుకుంటే బాగుంటుందని, మాలో ఎవరో ఒకరికంటూ ప్రచారం చేసుకుంటే క్లారిటి ఉండదన్నారు. మాజీ లిడ్‌క్యాప్ డైరెక్టర్ అవుల తిప్పేస్వామి మాట్లాడుతూ పార్టీ కోసం కొందరు త్యాగాలు చేయక తప్పదని, ఎవరు అభ్యర్థే నిర్ణయించుకుంటే భాగుంటుందన్నారు.

మేనిఫెస్టోను మాఫీ చేసిన ఘనత టిడిపిది

- ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ - అర్బన్ ఎమ్మెల్యే అనంత

చిన్నారితో ఆనందంగా ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫోస్టోను ఆన్‌లైన్‌లో కూడా లేకుండా మాఫీ చేసిన ఘనత చంద్రబాబుదని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని 43, 46 డివిజన్ల పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రామన్ని అర్బన్ ఎమ్మెల్యే స్థానిక కార్పోరేటర్లు ఇషాక్, రాజేశ్వరిలతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటంఉబాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారు. చివరికి ఇచ్చినహామీలను అమలు చేయకుండా ఆన్‌లైన్‌లో సైతం కనపడకుండా మాయం చేశారని విమర్శించారు. అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మూడేళ్ల కాలంలోనే 96 శాతంపైగా అమలు చేయడంతోపాటు ప్రజా మన్ననలను చూరగొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేసేందుకై సచివాలయ వార్డు వాలెంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారని, ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా ఆయా వ్యవస్థలు పనిచేయాలని సూచించారు. ఈసందర్భంగా స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి భరోసా కల్పించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్యలతోపాటు పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

అందేపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

గంగపూజ చేస్తున్న మంత్రి ఉష శ్రీచరణ్

కంబదూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

కంబదూరు మండలంలోని అందేపల్లి గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర శిశు సంక్షేమ,మహిళా సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షం కురుస్తున్నప్పటికీ తప్పెట్ల వాయిద్యాలతో ఆ గ్రామ సమీపంలోని కంబదూరు చెరువు మరువు వద్ద గంగపూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం జగనన్న పాలనలో రాష్ట్రంలోని కుంటలు, చెరువులు, నదులు, డ్యాంలు, రిజర్వాయర్లు అన్ని వర్షం నీటితో నిండి జలకళతో కనిపిస్తోందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రజలు అటు జగన్ పాలనలో ఇటు వరుణ కటాక్షాలతో అన్ని విధాలుగా సంతోషాలతో కుటుంబ సభ్యులతో కాలం గడుపుతున్నారని ఆమె అన్నారు. ఆమె వెంట అందేపల్లి బాబురెడ్డి, గుద్దెళ్ల నాగరాజు, కంబదూరు సర్పంచు తనయులు గంగాధర్, అంజి, కంబదూరు ఉపసర్పంచు లావణ్య, కురాకులపల్లి గ్రామ సర్పంచు చంద్రశేఖర్‌యాదవ్, నీలి శంకరప్ప, ఎంపిపి తిమ్మరాజమ్మ, రాళ్ల అనంతపురం భీమేష్, ములకనూరు గోవిందు, మీ సేవ కుమార్, కన్వీనర్ జెక్కిరెడ్డిపల్లి బాలరాజుయాదవ్, కంబదూరు కస్తూర్బా స్కూల్ కమిటీ చైర్మన్ కొత్తపల్లి లింగమూర్తి, కొత్తకదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో చంటిపిల్లాడిని భుజాలపై ఎక్కించుకున్న ఎమ్మెల్యే

అనంతపురం , సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

పేదవాడి సొంత ఇంటి కల నిజం చేసిన గొప్ప మనస్సు వ్యక్తి మన జగనన్న అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పుట్లూరు మండలం గరుగు చింతలపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సమయంలో ఒక చంటి పిల్లాడిని బుజాలపై ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఎక్కించుకోవడంతో అ గ్రామ ప్రజల ఆనందానికి హద్దులు లేవు. ఎమ్మెల్యే గ్రామస్తులతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ తమకంటూ ఒక సొ ంత ఇల్లుఉండాలని అనుకుంటారని, అందుకోసం వాళ్లు జీవిత కాలం శ్రమి స్తూ ఉంటారని అన్నారు. ఇక పేదవాడి విషయానికి వస్తే అది అందని ద్రాక్ష గానే ఉంటుందని అన్నారు. ఇవన్నీ చూసి జగనన్న ఆ పేద వాళ్ల కోసం ఇంటి స్థలం ఇవ్వడమేకాదు. ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు కూడా ఇచ్చి వాళ్ల జీవితకాల కలని నెరవేరుస్తున్నారని, ఇన్ని సంక్షేమ పథకాలు ఇంత మంది పేద వాళ్లకి అందుతుంటే పచ్చ మీడియా పిచ్చి రాతలన్ని రాస్తున్నారని విమర్శించారు. పేదవాడుఅమరావతిలో ఉండకూడదా..? అది డబ్బులు ఉ న్న వాళ్లకేనా.. జగనన్న ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని అంటే అది వీలు కాదు అంటున్నారు. మరి ఇందులో రియల్ ఎస్టేట్ మాయ, మోసాలు లేకపోతే, వీళ్లెందుకు భుజాలు తడుముకుంటున్నారో, విజ్ఞులైన ప్రజలే గమనించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

02ATP27.qxd:02ATP27.qxd 10/09/22 10:33 PM Page 1

మండల వ్యవసాయ సలహా కమిటీ ఏర్పాటు - ఏడిఏ లక్ష్మన్‌నాయక్

విలేకర్లతో మాట్లాడుతున్న ఏడిఏ లక్ష్మన్‌నాయక్

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో రాయదుర్గం వ్యవసాయ ఏడిఏ లక్ష్మన్‌నాయక్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ సలహా కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మండలంలోని తహశీల్దారు, ఎంపిడిఓ, విద్యుత్ ఏఈ, ఎన్ఆర్‌జిఎస్ ఏపిఓ వైకెపి ఎపిఎం, ఎంఇఓ, ఎస్ఐ, హెచ్ఎలొసి జెఇ, హార్టికల్చర్ అధికారులు వీరందరితో ఓ కమిటీ ఏర్పాటు చేశామని, ఈ కమిటీ మెంబర్లు అందరూ ఆర్‌బికె కేంద్రాల్లో ప్రతి నెలా మొదటి వారం సమాలోచనలు నిర్వహించి, రైతులకున్న సమస్యల పట్ల సమీక్ష నిర్వహించబడున్నారు. కొన్ని సమస్యలను ఆర్‌బికెలలోనే పరిష్కరిస్తామని, పరిష్కారం కాని సమస్యలు మండల కేంద్రంలో ప్రతి నెలా రెండో వారంలో సమావేశం నిర్వహించి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చినట్లు వారు తెలిపారు. రైతుల పంటలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు సకాలంలోరైతులకు అందకపోయినా, పంట పొలాలపై క్రిమి సంహారక కీటకాలు పంటలపై దాడిచేసినా ఇలాంటి వాటిపై ప్రత్యేకంగా ఆర్‌బికెలలో చర్చించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మండలంలో 111 శాతం ఇ క్రాప్ బుకింగ్ పూర్తి అయిందని, ఇకెవైసి 63 శాతం పూర్తి అయిందని వారు తెలిపారు. కొంత మంది రైతులు సకాలంలో మండల పరిధిలో లేని కారణంగా పిఎంఇవై ఇకెవైసి తక్కువశాతం నమోదు అయినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల వ్యవసాయ అధికారి బాషా, హార్టికల్చర్ ఆఫీసర్ దస్తగిరి, వీరాంజినేయులు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి పొలాలను పరిశీలిస్తున్న ఏడిఏ

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

- గ్రామాల్లో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి ఎంపిపి పద్మ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పద్మ

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి యు.పద్మ ఆధ్వర్యంలో ఎంపిడిఓ షకీల బేగం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించిన వ్యవసాయ భీమా నూతనంగా 150 ఇండ్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, మండలంలోని అన్ని పాఠశాలలకు టెక్స్ బుక్కులు, నోట్ బుక్కులు, బూట్లు అందజేశామని, చేయూత దరఖాస్తులు నమోదు చేశామని, 68 కొత్త పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. సచివాలయాల పరిధిలో నిర్మాణంలోని భవనాలను త్వరగా పూర్తి చేయాలని గ్రామాల్లో మంచి నీటి సమస్య ఎదురైతే సర్పంచులు, వారివారి గ్రామాలకు నీటి ట్యాంకుల ద్వారా ప్రజలకు నీరు అందించాలని మండల కమిటీ తీర్మాణం చేసింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏడిఏ లక్ష్మణ్‌నాయక్, తహశీల్దారు శ్రీనివాసులు, జడ్పిటిసి నీలవేణి, వైస్ ఎంపిపిలు రమేష్, నాగలక్ష్మి, ఎంఇఓ తిమ్మప్ప, ఇఓపిఆర్‌డి విజయమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంతకుమారి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేషులు, కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా, మండల వ్యవసాయ అధికారి బాషా, పశువైద్యాధికారి వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి మెంబర్లు, పంచాయితీ కార్యదర్శిలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఏ లక్ష్మణ్‌నాయక్

ఎపిటిఎఫ్ శెట్టూరు సభ్యత్వ నమోదు

సభ్యత్వంను అందజేస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

శెట్టూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ ఆధ్వర్యంలో రెండవ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో బ.గానంగా మండలంలోని చెర్లోపల్లి కాంప్లెక్స్ పరిధిలో 106 సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిత్తయ్య, ప్రధాన కార్యదర్శి డి.మురళీలు మాట్లాడుతూ.. నేడు ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్షసాధింపు చర్యలను ఎండగడుతూ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఉపాధ్యాయులకు వృత్తి పట్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కారం చేయుటలో ఎపిటిఎఫ్ ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆహ్వానితులు రవి, కృష్ణ సీనియర్ నాయకులు, ఈరన్న, ఎరిస్వామి, ధనుంజయ, శ్రీనివాసులు, నాయకులు వీరభద్ర, తిప్పేస్వామి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటలసాగు.. ఇకెవైసి నమోదులపై సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ సంధ్యకుమారి

శెట్టూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : అగ్రి అడ్వైజరీ బోర్డు సభ్యులతో సమావేశంలో వేరుశనగ పంటల సాగు విస్తీర్ణం, సాగు యాజమాన్య పద్ధతులు గురించి చర్చించారు. ఖరీఫ్ 2022 ఈ పంట వివరాలు తప్పక నమోదు చేసుకోమని రైతులకు తెలియజేశారు. అలాగే ఈ పంట నమోదులో రెవెన్యూ శాఖ, సర్వేయర్, వ్యవసాయ/ఉద్యాన సహాయకులు కూడా పాల్గొంటారని ప్రభుత్వం వారు నిర్ణయించడం జరిగింది. ఎపిఎంఐపి పథకం ద్వారా డ్రిప్ స్ప్రింక్లర్‌లు సబ్సిడి కింద కావలసిన వారు రైతు భరోసా కేంద్రంకు వెళ్లి తమ వివరాలు నమోదు చేసుకోమని తెలియజేయడం జరిగింది. పిఎం కిసాన్ సంబంధించి ఇకెవైసి పెండింగ్, కొత్త రిజిస్ట్రేషన్‌లు చేయించుకోవాలని తెలిపారు. కౌలు రైతుల గుర్తింపు కార్డులు కావాల్సిన వారు సచివాలయంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌ను సంప్రదించి నమోదు చేసుకోమని తెలియజేజయడం జరిగింది. రైతు భరోసా మాస పత్రిక కావాల్సిన వారు రైతు భరోసా కేంద్రంను సంప్రదించమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంధ్యకుమారి, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బలమే జీవనం...బలహీనతే మరణం

విద్యార్థులకు సూక్తులు తెలుపుతున్న స్వామి అర్చనానంద

స్వామి వారి సూక్తులు ఆలకిస్తున్న విద్యార్థులు

డి.హిరేహాళ్ సెప్టెంబరు 9 ప్రభాతవార్త : బలమే జీవనం బలహీనతే మరణం అని స్వామి వివేకానంద తెలిపిన విషయాన్ని భవిష్త్ తరాలైన మీరు గ్రహించాలని స్వామి అర్చనానంద పిలుపునిచ్చారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండలం పులకుర్తి, సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, శ్రీనివాసులు అధ్యతన పల్లె పల్లెకు స్వామి వివేకానంద కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్వామి వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు చైతన్యవంతులుగా ఎదిగి ఆయన గురించి విద్యార్థులు తెలుసుకుని ముందుకు సాగాలన్నారు. మానసికంగా దృఢంగా ఉన్న మీ లాంటి వారు ఈ దేశాన్ని ముందుకు నడిపించేందుకు ఎంతో అసరమని స్వామి తెలిపారు. ప్రతి ఒక్కరు తమలో ఉన్న ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని ప్రతి ఒక్కరు శక్తి వంతులుగా ఎదిగాలని యువకులు సింహాలై గర్జించాలి గర్జంచేలా ఉండాలని పేర్కొన్నారు. ఏదైనా సాధించాలంటే గొప్ప లక్ష్యం కలిగి ఉండాలని ఒక లక్ష్యం కలిగిన వ్యక్తి పదితప్పులుచేస్తే ఏలక్ష్యంలేని వ్యక్తి యాభై తప్పులు చేస్తారని చెప్పారు. తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సోమలాపురం పాఠశాల పూర్వ విద్యార్థి మద్దిలేటి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలని ఇతరులకు సహాయం చేసినప్పుడే తృప్తినిస్తుందని మానవ సేవే మాధవ సేవగా ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారిలో ముగ్గురు విద్యార్థులకు రూ.3000లు, రూ.2000లు వంతున పారితోషకం అందిస్తామని ఆయన విద్యార్థులకు చెప్పారు. సంఘం కార్యదర్శి, లోకసత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటరమణబాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు చైతన్యవంతులై సమాజానికి తమ వంతు సహకారం అందించేందుకు కృషిచేసి నవ సమాజం ఏర్పాటుకు నడుం బిగించాలని తెలిపారు. ఇందులో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణ


ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ సెప్టెంబరు 9 ప్రభాతవార్త : ముందే వర్షాకాలం ఆపై అధికవర్షాలతో వరద నీటితో ముంపుకు గురైన గ్రామాలు దోములకు నిలయమయ్యాయి. ఇది గుర్తించిన సర్పంచు రాళ్ళ రామలక్ష్మమ్మ గొడిసెలపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి దోముల నివారణకు ఫాగింగ్ చేయించారు. దోములతో గ్రామ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పించేందుకు ముందస్తు జాగ్రత్తగా ఈ ఫాగింగ్ చేయిస్తున్నట్లు ఆమె తెలిపారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా రక్షణ కల్పించాలంటే గ్రామాలు, ప్రజల నివాస పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచి సీజనల్ వ్యాధులు ప్రభల కుండ జాగ్రత్తలు చేపట్టినట్లు వైకాపా సీనియర్ నాయకులు, సర్పంచు సలహాదారులు రాళ్ళ తిమ్మారెడ్డి తెలిపారు.

ప్రభుత్వంకు మంచి పేరు తేవాలి

వలంటీర్లకు నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ సెప్టెంబరు 9 ప్రభాతవార్త : వలంటీర్లుగా ఎంపికైన వారు ప్రభుత్వంకు పెంచి పేరు తేవాలని ఎంపీపీ సలహాదారులు వన్నూరు స్వామి, సర్పంచు శ్రీనివాసులురెడ్డి సూచించారు. శుక్రవారం డి.హిరేహాళ్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు అధ్యక్షతన మండల పరిధిలోని ఆరు గ్రామాల వలంటీర్లు పోస్టులకు నూతన అభ్యర్థుల ఎంపిక జరిగింది. మండల పరిధిలోని పులకుర్తి పంచాయతీ పరిధిలో మహేష్, బచ్చలప్ప, సోమలాపురం పంచాయతీ పరిధిలో అంబరీష్ లను ఎంపిక చేశారు. డి.హిరేహాళ పంచాయతీ పరిధిలో అసుండి రుబియా, కురిహట్టి కృష్ణప్ప, మురడి గ్రామ పంచాయితీ పరిధిలో యశ్వంత్‌లను నియమించి నియామక పత్రాలను అందించారు. ఇందులో కార్యదర్శి నాగరాజు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్ లు పాల్గొన్నారు.

మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం

మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

కణేకల్లు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, అనుబంధ శాఖలు పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, విద్యుత్‌శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు కమిటీ సభ్యులు హాజరయ్యారు. బోర్డు చైర్మన్‌గా కె.వి.ప్రకాష్‌రెడ్డి వ్యవహరించారు. మండలాధికారులు వారి శాఖల పురోగతిని సభ్యులకు వివరించారు. సభ్యులు పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఎరువుల కేటాయింపు, రైతు భరోసా కేంద్రాలతోపాటు సొసైటీలకు కూడా డిఎపి, 10.26.26 రకపు ఎరువులను కేటాయించాలని సభ్యులు కోరారు. ఈ పంట నమోదు, అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతును తప్పకుండా వారు వేసిన పంటను మాత్రమే నమోదు చేయాలని తెలియజేశారు. చేపల పెంపకం దారుల సొసైటీకు ప్రతి సంవత్సరం జులై నెలలోనే విత్తన చేపను సబ్సిడి ద్వారా సరఫరా చేయాలని సభ్యులు కోరారు. పెండింగ్‌లో ఉన్న భీమా పరిహారం వెంటనే విడుదల చేయాలని సభ్యులు కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు అలాగే పొంగిన వాగులకు నష్ట పోయిన రైతుల పంటలకు, ట్రాన్స్‌ఫార్మర్‌లకు, విద్యుత్ స్తంబాలకు, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. సభ్యులు కోరిన అంశాలను జిల్లా స్థాయికి నివేదించి తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేకాధికారి ఎం.రవి తెలిపాడు. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆబ్జర్వర్‌గా నీలమయ్య, డిఎం హాజరయ్యారు.

ఇంటిపట్టాలివ్వకుండా అడ్డుకొంటూ ఎమ్మెల్యే కేశవ్ డ్రామాలు చేస్తున్నారు..!

-ఇన్నేళ్లు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉండి మైలారంపల్లికి ఏం చేశారో చెప్పాలి -తాను చెప్పిన చోటే ఇంటిస్థలాలివ్వాలి అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు-ఉరవకొండలో విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మైలారంపల్లి గ్రామం లో ఇంటిపట్టాలివ్వకుండా ఇంత కాలం అడ్డుకొంటూ వస్తూ ఇప్పుడెమో ప్రజలకు ఏదో మంచి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ డ్రామాలు చేస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన ఉరవకొండలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పీఏబీఆర్ డ్యాం చరిత్రలో ఎన్నడూ లేనటువంటి వరద గతం వారం రోజులుగా వచ్చి చేరుతుండటంతో డ్యాం క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడంవల్ల మైలారంపల్లి గ్రామంలోకి నీరుచేరి కొందరి ఇల్లు ముంపునకు గురయ్యాయన్నారు. గురువారమే తాను, వైసీపీ నాయకులు గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో మాట్లాడటం పరిస్థితిని సమీక్షించడం జరిగిందన్నారు. గ్రామప్రజలు ఎత్తుప్రాంతంలోని సర్వేనంబర్ 224సిలోగల ప్రభుత్వ భూమిలో ఇంటి పట్టాలు ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారన్నారు. అయితే ఎమ్మెల్యే ఇంకా ప్రజలను భయపెట్టాలని, తాను చెప్పిందే వినాలన్నట్టు వ్యవహరిస్తున్నారన్నారు. తాను సూచించిన చోట పట్టాలివ్వాలని అధికారులను కూడా బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ఇన్నేళ్లుగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉండి తన సొంత పంచాయతీలోని మైలారంపల్లి గ్రామానికి ఎం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిమ్మిక్కులు మానుకోకపోతే ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. గ్రామ ప్రజల అభిప్రాయం మేరకే వారు కోరిన చోటే ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని వై.విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు.

లబ్దిదారులు అడిగిన చోటే వారికి పట్టాలివ్వండి..!

-వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి

-పీఏబీఆర్ ముంపు గ్రామం మైలారంపల్లిలో పర్యటన

మైలారంపల్లి గ్రామంలో పర్యటిస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : లబ్దిదారులు ఎవరు ఎక్కడ అడిగితే అక్కడే వారికి ప్రభుత్వ భూమిలో పట్టాలిచ్చి ముంపు సమస్యను పరిష్కరించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం సాయంత్రం ఆయన పీఏబీఆర్ ముంపు గ్రామమైన మండల పరిధిలోని మైలారంపల్లిను సందర్శించారు. నీరు చేరిన ఇళ్లను పరిశీలించిన ఆయన వివిధ ప్రాంతాల్లో తలదాచుకొంటున్న గ్రామస్థులతో మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నలుగుతున్న ఇంటి పట్టాల సమస్యపై గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర, ఉరవకొండ తహశీల్దార్ బ్రహ్మయ్యకు ఫోన్‌చేసి మాట్లాడారు. గ్రామంలోని సర్వే నంబర్ 224సిలోని, స్థానిక ప్రభుత్వ పాఠశాల వెనుక వైపునగల ప్రభుత్వ భూమిలో లబ్దిదారులు ఎక్కడ అడిగితే వారికి అక్కడ కాలయాపన చేయకుండా పట్టాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ భూమిలో పట్టాలు తీసుకోవడానికి దాదాపు 90 మంది లబ్దిదారులు సిద్ధంగా ఉన్నారని ఆలస్యం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులకు పట్టాలిస్తే నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పక్కా ఇళ్లు మంజూరై వారు కొత్తగా ఇళ్లు నిర్మించుకుంటారని ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..!

-ఎన్నికల సమయంలో ఇచ్చిన 98శాతం హామీలను నెరవేర్చిన ఘనత సీయం జగన్‌దే-ఉరవకొండలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజలకు సంక్షేమ పథకాల లబ్దిను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 3వ వార్డులో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కాలనీకు చేరుకోగానే స్థానిక వైసీపీ శ్రేణులు, అభిమానులు ఆయనకు షాలువాకప్పి పూలమాలలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. అధికారులు, వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఆయన గడిచిన మూడున్నర సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతోపాటు వ్యక్తిగత లబ్దిని వివరిస్తూ రూపొందించిన బ్రోచర్లను అందజేసి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన 98శాతం హామీలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వార్డు సభ్యురాలు పద్మావతి పార్టీ ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

21వ తేదీ నుండి బీబీ జైనబ్బీ అమ్మవారి ఉరుసు ఉత్సవాలు

-పోస్టర్లు విడుదల చేసిన దర్గా కమిటీ పెద్దలు, భక్తులు

-21న గంధం, 22న ఉరుసు, 23న జియారత్ కార్యక్రమాలు

ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : పట్టణంలోని హిందూ ముస్లింల సమైఖ్యకు చిహ్నంగావున్న ప్రసిద్ధ పాక్‌దామన్ హాజ్రత్ సయ్యదున్నిసా బీబీ జైనబ్బీ రహంతుల్లా అలైహావారి ఉరుసు ఉత్సవాలు ఈనెల 21వ తేదీ నుండి 3 రోజుల పాటు జరుగనున్నాయి. పట్టణంలోని స్థానిక దర్గాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుక్రవారం మధ్యాన్నం దర్గా కమిటీ ఉరుసు ఉత్సవాల పోస్టర్లను స్థానిక భక్తులతో కలిసి విడుదల చేసింది. ఉత్సవాల్లో భాగంగా ఈనెల 21న బుధవారం గంధం కార్యక్రమం జరుగనుండగా 22న గురువారం ఉరుసు ఉత్సవం, 23న శుక్రవారం జియారత్ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 22, 23 తేదీల్లో రెండు రోజులపాటు ఖవ్వాలి జరుగనుంది. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఉత్సవాలను జయప్రదం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ప్రెసిడెంట్ చాబాల షేక్ అల్లాబకాష్, వైస్ ప్రెసిడెంట్ ప్యారం కేశవానంద, అసోసియేట్ ప్రెసిడెంట్ సయ్యద్ మహ్మద్ రఫీక్, సెక్రెటరీ కె.మైనుద్దీన్, జాయింట్ సెక్రెటరీ కె.ఖాధర్‌బాషా, ట్రెజరర్ పామిడి నూర్, జాయింట్ ట్రెజరర్స్ యస్.బషీర్, బి.సాధిక్‌వలి, మేనేజర్ బళ్లారి జమీల్, డైరెక్టర్లు అయ్యర్ బాబా ఫకృద్దీన్, హెచ్.జాబీర్, యస్.యం.రఫీక్, ముష్టూరు వి.బాష, పామిడి ముబీన్, తలారి నారాయణ, బెలగల షమ్ము, జి.తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలఅకలి తీర్చే అన్నా క్యాంటిన్‌ను తొలగించడం అమానుషం - ఉమా

పేదలకు అన్నం వడ్డిస్తున్న ఉమా

బ్రహ్మసముద్రం, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త, : ప్రజల అకలితీర్చే అన్నాక్యాంటిన్‌ను తొలగించడం అమానుషంఅని తెదేపా కళ్యాణదుర్గం ఇన్చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అన్నారు. మండలకేంద్రంలో ఒకరోజు అన్నాక్యాంటిన్ కార్యక్రమంలో భాగంగా కన్వినర్ శ్రీరాములు అధ్వర్యంలో ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన అనంతరం జరిగిన ఒకరోజు అన్నా కా్యంటిన్ కార్యక్రమంలో గ్రామాలనుండి తరలి వచ్చిన తెదేపానాయకులు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం యన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం ఉమా మాట్లాడుతూ పేదప్రజల అకలితీర్చే అన్నాక్యాంటిన్ కార్యక్రమాన్ని నీరుగార్చి పేదప్రజల నోటికాడి కూడుకాక్కున్న ఘనత వైసీపి ప్రభుత్వంకే దక్కుతుందని అన్నారు.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగావున్నప్పుడు రైతులకు అవసరమైన డ్రిప్,స్పింకర్లు రాయితీతో అందిచి రైతులకు అండగానిల్చిని ఘనత చద్రబాబుది అన్నాడు ఈనాడు రైతులకు ప్రభుత్వంవచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా రైతులకు డ్రిప్ అందించకుండా రైతు పక్షపాత ప్రభుత్వం అనిగొప్పలు చెప్పుకొవడంకాదు అనిఅన్నారు.2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలతో ముందుకుసాగుతానని అన్నారు.ప్రతి కార్యకర్త చంద్రబాబునాయుడును 2024లో ముఖ్యమంత్రిని చేసేలా లోకేష్‌గారి సారధ్యంలో ప్రతికార్యకర్త కష్టపడి ముందుకు సాగాలని అన్నారు.మన కళ్యాణదుర్గంలోని 114 చెరువులు, బీటీపికి సాగునీరు అందించే లక్ష్యంకు శ్రీకారం చుట్టిన మన ప్రియతమనేత చంద్రబాబునాయుడు పనులు చేపట్టిన కార్యక్రమంను ముందుకు తీసుకెళ్ళాస్సిన ప్రభుత్వం మూడేళ్ళ పరిపాలనలో ఒక్కఅడుగు తవ్వకుండా రైతులను మభ్యపెడుతూ అదిగో బీటీపి ఇదిగో బీటీపికి నీరు అని అపద్దాలు చెప్తే రైతులు నమ్మరని అన్నారు.దేవుని చల్లనిచూపుతో బీటీపి నిండుకుండలా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులు పెద్దఎత్తున పాల్గోన్నారు

తాటాకులదొడ్డి గ్రామానికి శాశ్వత పరిష్కారం చూపండి

వంకను పరిశీలిస్తున్న జడ్‌పిటీసి

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 09 ప్రభాతవార్త, : మండలకేంద్రంలోని తాటాకులదొడ్డి గ్రామానికి శాశ్వత పరిష్కారం చూపాలని జడ్‌పిటీసి ప్రభావతితో విన్నవించుకొన్న ప్రజలు తాటాకులదొడ్డి గ్రామానికి వెళ్ళాలన్నా రావాలన్నా మధ్యలో వంకవుండటంతో వర్షాలు పడ్డప్పుడల్లా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.శుక్రవారం మంత్రి ఉషాశ్రీచరణ్ అదేశాల మేరకు అక్కడికివెళ్ళిన జడ్‌పిటీసి అక్కడి పరిస్థితిని పరిశీలించారు.వంకదాటుతూ ఈమధ్యనే ఒకబాలిక ప్రమాదంకు గురిఅయిందని ప్రాణనష్టం జరగలేదని అన్నారు తాటాకులదొడ్డి గ్రామానికి శాశ్వత పరిష్కారం చూపాలన్న ప్రజల విన్నపం మేరకు ఇంజినీరింగ్ అసిస్టెంట్ హరీష్‌తో ఎస్టిమేషన్ వేయించి మంత్రి గారితో మాట్లాడి పరిష్కారం చూపుతానని ప్రజలకు జడ్‌పిటీసి తెలిపారు

అన్నదానంకు మించిన వరంలేదు.. కడుపు నింపే అన్నమే తృప్తి

-ఎన్నోఏళ్లుగా ప్రతి నెలా 9న ప్రభుత్వాసుపత్రిలో గర్భవతులకు పౌష్టికాహారం-ఆదర్శంగా నిలుస్తున్న అన్నదాతలు విజయలక్ష్మి, శివారెడ్డి దంపతులు

ఆసుపత్రిలో అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

గోరంట్ల, సెప

03ATP09.qxd:03ATP09.qxd 10/09/22 11:34 PM Page 1

పామిడి ప్రజలకు త్రాగునీటిని అందించలేని దుస్థితి ఎందుకొచ్చింది

- అధికారులను ప్రశ్నించిన జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ

పామిడి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త

పామిడి పెన్నానది నుండి అనేక ప్రాంతాలకు త్రాగునీటిని అందిస్తున్న అధికారయంత్రాంగం ఇక్కడి ప్రజలకు త్రాగునీటిని అందించలేని దుస్థితి ఎందుకొచ్చిందని జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ ప్రశ్నించారు. ఇదివరకూ మోటార్లు కాలిపోవటం ప్రస్తుతం పెన్నానది ఉధృతంగా ప్రవహి స్తుండటం కారణంగా గత 15 రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొ ంటు న్నారని వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వార త్రాగునీటిని సరఫరా చేయాలని జనసేనపార్టీ నాయకులు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేకాధికారి శశికళకు వినతిపత్రాన్ని అందజేశారు. పామిడి పెన్నానది నుండి సత్యసాయి వాటర్ ప్రాజెక్టు ద్వార అనేక ప్రాంతాలకు త్రాగునీటిని పంపింగ్ చేస్తున్నారని మరి ఇక్కడి ప్రజలకు త్రాగునీటిని అందించకపోవటంలో ఆంతర్యమేమిటో అంతు పట్టని విధంగా తయారైందన్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి పెన్నాన దికి నీటిని వదులుతున్న తరుణంలో మోటార్లు ముంపుకు గురవుతుండటం, మోటార్లు కాలిపోతుండటాన్ని కారణంగా చూపిస్తూ త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని ప్రకటిస్తు న్నారే కానీ ఇక్కడి నుండి నీటిని తరలించుకుపోతున్న సత్యసాయి వాటర్ ప్రాజెక్టు వారితో చర్చించి పామిడి ప్రజలకు త్రాగునీటిని సరఫరా ఎందుకు చేయించలేకపోతున్నారో చెప్పాల్సిన బాధ్యత అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పట్టణంలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడితో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి తక్షణం సత్యసాయి వాటర్ ప్రాజెక్టు వారితో చర్చించి ప్రతా య్యమ్నాయ మార్గాల ద్వార త్రాగునీటి సరఫరా చేయాలని లేనిపక్షంలో జనసేన పార్టీ ప్రజల పక్షాన ఉద్యమి స్తుందని ధనుంజయ హెచ్చరించారు. స్పందించిన గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి శశికళ గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ప్రస్తుతం ట్యాంకర్ల ద్వార ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలియజేస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. జనసేనపార్టీ నాయకులు వేణుగోపాల్, షేక్షావలి, ఖాజావలి, లాలుస్వామి, జమీర్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారి శశికళకు వినతిపత్రం అందిస్తున్న జనసేనపార్టీ నాయకులు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- కార్యాలయాన్ని ముట్టడి..కమిషనర్‌కు వినతి

అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఆఫీస్‌ను ముట్టడించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, నాగేంద్రకుమార్ మున్సిపల్ యూనియన్‌జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగ భూషణ, సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ హాజరై మాట్లా డుతూ.. జులై నెలలో సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయా లని, రాష్ట్ర ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్, రిస్క్ అలవెన్స్ ఓహెచ్ఎ మొదలగు ఒప్పంద హామీలు అమలు చేయాలని, ఇది వరకే రాష్ట్ర ప్రభుత్వానికి పలు మార్లు మినిట్స్ కాపీని ఇవ్వాలని, పై సమస్యలు పరిష్కారం చేయాలని అడుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోందన్నారు. అదే విధంగా 2021 జనవరిలో నెలలో 409 మందికి, జనవరి నెల హెల్త్ అలవెన్స్ పడలేదని, 2022 జూన్, జులై నెలలో దాదాపు 18 మందికి వేతనాలు పడలేదని, ఇంజినీరింగ్ కార్మికులు 60 సంవత్సరాలు పైబడిన కార్మికుల్ని దాదాపు 16 మందిని తొలగించడం జరిగిందన్నారు. వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని వినతిపత్రంలో తెలియజేశామన్నారు. కమిషనర్ స్పం దిస్తూ మున్సిపల్, విద్యుత్ కార్మికులకి ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ ఉంటుంది. మీరు ఈ గ్రీవెన్స్‌లో ఏ సమస్య ఉన్నా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఇంజినీరింగ్ వాటర్ వర్ క్స్ కార్మికులు, స్ట్రీట్ లైటింగ్ కార్మికులు, పార్క్ వాచర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు. వీరికిమద్దతుగా పారిశుద్ధ్య కార్మికులు మద్దతు తెలియజేశారు. ఈముట్టడి కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు లోకేష్; సూరి, లక్ష్మయ్య, ఓబుల్‌పతి, రాయుడు, వేణు, సతీష్, బాషా, వలి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

సమస్యలను కమిషనర్‌కు తెలియజేస్తున్న కార్మికులు

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది

- జెడి చంద్రనాయక్,సలహా మండలి చైర్మన్ ఆలమూరుసుబ్బారెడ్డి

అనంతపురం రూరల్,సెప్టెంబర్09ప్రభాతవార్త:

రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్ర నాయక్, రూరల్ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, ఎంపిపివర లక్ష్మి, జెడ్పిటిసి చంద్రకుమార్ పేర్కొన్నారు.శుక్రవారం నగరంలోని కృషి భవనంలో వ్యవసాయ శాఖ అధికారులు సలహా మండలి సర్వసభ్య సమావేశం నిర్వహించిరు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్, వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి,ఎంపిపి వరలక్ష్మి, జెడ్పిటిసిచంద్ర హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలోని అన్నదాతల కష్టాలు తెలుసు కున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల కష్టాలు గ్రామాల్లోనే పరిష్కరించడం కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిన వాటి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా రైతులకు అందివడం జరుగుతుందన్నారు.ఈ ఆర్‌బికే అనే వ్యవ స్థ పేరు ప్రపంచ స్థాయిలో వినపడడం జరుగుతుందన్నారు. పంటలు వేచిన రైతులు ఆ పంటలో నష్టం రాకుండా చూసుకోవాలన్నారు.వరి, వేరుశెనగ, పప్పుశెనగ వేచి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించిం దన్నారు.అదే విధంగా రైతులందరు వారు వేచిన పంటను తప్పని సరిగా ఈ క్రాప్ బుకింగ్,ఈకేవైసి చేసుకోవాలని ఆ విధంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ అన్నీ రైతులకు వస్తాయన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులకు ఎరువులు, విత్తనాలు అదే విధంగా రైతులకు అవసర మైన అన్నింటిని అందివడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోమన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు.రైతులు పశుగ్రాసంను పెంచి వాటి ద్వారా పాడి పశువులను, గోర్రెల ను, మేకలను పెంచాలన్నారు.బిందు సేద్యంకు సంబం దించిన పరికరాల ను సబ్సిడిపై రైతులకు అందించాలని తీర్మనం చేశారు. రూరల్ మండలానికి అత్యధిక ఇన్‌పుట్ సబ్సిడిని అంధించిన జెడి చంద్రనాయక్‌ను ప్రజ ప్రతి నిధులు అధికారులుసన్మానించారు. ఈకార్యక్రమంలో ఏఓవెంకటేశ్వరప్రసాద్, ఏఈఓప్రసాద్, మండల స్థాయి అధికారులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు రామవత్‌పరమేష్ నాయక్,చిన్నవెంకటప్ప, సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దాసరి చలపతి,విహెచ్ఏస్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి

జెడి చంద్రనాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సైబర్ క్రైం బాధితులతో సమాలోచన - సిపిఎం నాయకులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

.ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని కొన్ని సంస్థలు రుణాలు ఇస్తామని చెప్పి పేద, మధ్య తరగతి వర్గాన్ని ప్రలోభాలకు గురిచేసి వారి చేత అవసరంలేని, ఉపయోగానికి రాని కొన్ని వస్తువులను అంటగట్టి ప్రజల యొక్క ఆర్థిక స్థితిని దిగజార్చి ఆ కుటుంబాలు మానసికంగా కృషించి, ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఈ కాలంలో విపరీతంగా పెరిగాయని సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని యాపులు రుణాలను ఇస్తామని, ఇంకొన్ని మీకు అదృష్టం వచ్చి లాటరీ తగిలిందని ఆ లాటరీ డబ్బులు చెల్లించాలంటే ముందుగా కొంత అమౌంట్ కట్టాలని, ఆ విధంగా కొంత అమౌంట్ కట్టిన తర్వాత కంపెనీ నియమాల ప్రకారం ఇంకొంత అమౌంట్ చెల్లించాలని ఈ విధంగా ప్రజలతో లక్షలు లక్షలు కట్టించుకుని మోసాలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేయలేకపోతున్నాయి. ఎవరైనా బాధితులు పోలీస్‌స్టేషన్‌కి వెళ్లిన, సైబర్ క్రైం స్టేషన్‌కి వేళ్లున అక్కడ ఉన్నటువంటి కొంత మంది అధికారులు వీరి పట్ల చులకనగా చూడడం, హేలనగా మాట్లాడటంతో వారికి ఏమి చేయాలో తెలియక ఎక్కడికి పోవాలో తెలియక ప్రాణాలను తీసుకుంటున్నారని, కావున పోలీస్ అది .కారులు ఇటువంటి వారి పట్ల కఠినంగా ఉండాలని, బాధితులకు భరోసా ఇవ్వాలని సిపిఎం పార్టీ కోరుతోందన్నారు. బాధితులకు అవగాహన కల్పించడం కోసం ఈ నెల 15వ తేదిన ఎన్జీఓ హోం దగ్గర సమాలోచన కార్యక్రమం ఉంటుందని, కావున ఇలాంటి బాధితులు అందరూ వచ్చి మీ బాధలను తెలియజేసి మనలాగా ఇంకొకరు మోసపోకుండా సహాయ పడదాలన్నారు.

బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి - తహశీల్దారు

శింగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తహశీల్దారు ఈశ్వరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ 1098 అనంతపురం జిల్లా సమన్వయ కర్త కృష్ణమాచారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, వాటి అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దారు ఈశ్వరమ్మ, సిడిపిఓ ఉమాశంకరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైల్డ్‌లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలన్నారు. గ్రామీణ స్థాయిలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి వల్ల మాతృమరణాలు, శిషు మరణాలు అధికమవుతున్నా యి. కావున ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. అనంతరం తహశీల్దారు ఈశ్వరమ్మ మాట్లాడుతూ.. మండల పరిధిలో ఎక్కువగా బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని నమోదు అవుతుండటం వల్ల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్తాల గురించి తెలియజేస్తామన్నారు. సిడిపిఓ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం పిల్లలకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రత్యేకమైన పథకాలు ఏర్పాటు చేస్తోంది. కావున వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మండల వైద్యాధికారి ఫిర్దోషి మాట్లాడుతూ.. చిన్న వయస్సులో వివాహం కావడం వల్ల కుటుంబంలో ఏ విధంగా మెలగాలో తెలియక చాలమంది అమ్మాయిలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే చైల్డ్‌లైన్ 1098కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ 1098 కోఆర్డినేటర్ ఆదినా రాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హేమ, ప్రధానో పాధ్యాయురాలు సుజాత మ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, చైల్డ్‌లైన్ సిబ్బంది సురేష్‌కుమార్, ఇర్ఫాన్, మహిళా సంరక్షక కార్యదర్శి అంగన్‌వాడీ,ఆరోగ్య కార్యకర్తలు, సిహెచ్ఓ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు ఈశ్వరమ్మ

ప్రసంగిస్తున్న సిడిపిఓ ఉమా శంకరమ్మ

విఆర్ఓగా రవికాంత్ సేవలు అమోఘం

- విఆర్ఓల అసోషియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రవికాంత్‌కు అభినందనలు

పామిడి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త

పామిడి విఆర్ఓగా రవికాంత్ అందించిన సేవలు అమోఘమని తహశీల్దార్ సునీతాబాయి కొనియాడారు. ఇక్కడ విఆర్ఓగా విధులు నిర్వహిస్తూ కూడేరు విఆర్ఓగా బదిలీపై వెళ్ళిన రవికాంత్‌ను గురువారం రాత్రి తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తహశీల్దార్ సునీతాబాయి మాట్లాడుతూ కార్యాలయంలో అందరితో కలివిడిగా ఉంటున్న విఆర్ఓ రవికాంత్ విధులను అంకిత భావంతో నిర్వర్తిం చారని తెలిపారు. ఉద్యోగికి బదిలీలు సాధారణ మేనని నిబద్ధతతో ముందుకెళ్తున్న విఆర్ఓ రవికాంత్ బదిలీపై వెళ్ళటం బాధాకరం అన్నారు. విఆర్ఓల అసోషి యేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా రవికాంత్ ఎన్నిక కావటం గర్వకారణమని ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిన రెవెన్యూ ఉద్యోగులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేశారు. బదిలీపై వెళ్ళిన విఆర్ఓ రవికాంత్ మాట్లాడు తూ నేనే చదువుకునే వయసులోనే పామిడితో అనుబందం ఏర్పడిందని ఉద్యోగరీత్యా ఇక్కడ కొన్నేళ్ళుగా విఆర్ఓగా విధులు నిర్వహిస్తూ కూడేరుకు బదిలీపై వెళ్ళటం జరిగిందన్నారు. ఈక్రమంలో ఇక్కడి అధికారులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు అందించిన సహకారం మరువ లేనిదని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం విఆర్ఓ రవికాంత్‌తో పాటు ఆర్ఐగా విధులు నిర్వహిస్తూ గుత్తి తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా వెళ్ళిన లత, విఆర్ఓగా విధులు నిర్వహిస్తూ తాడిపత్రికి బదిలీపై వెళ్ళిన రవేష్‌లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఆర్ఐ క్రాంతికుమార్, విఆర్ఓలు శ్రీకాంత్‌రెడ్డి, సునీతాబాయి, పరంజ్యోతి, కీర్తి, అమర్, ముత్యాలు, అనూష, నరశింహారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ మేరీ, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, ప్రభుత్వ చౌకాదాన్యపు డిపోల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఓ రవికాంత్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పంట వేసిన ప్రతి రైతు నమోదు చేయించుకోవాలి

-రైతులకు అన్ని రకాల సేవలు అందుబాటులో - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ బొమ్మన శ్రీరామిరెడ్డి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఏఓ చిన్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మనశ్రీరామిరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అన్ని రకాల సేవలు రైతు భరోసా కేంద్రంలో అందుతున్నాయని, ఎవరికైనా కొత్తగా పాసుబుక్కులు వచ్చి ఉంటే వాటిని రైతు భరోసా పథకానికి నమోదు చేసుకునేందుకు ఆర్‌బికెలకు వెళ్లాలన్నారు. పిఎం కిసాన్‌కు సంబంధించి మండల వ్యాప్తంగా 70 శాతం మంది రైతులు ఇప్పటికే పూర్తి చేసుకున్నారని, ఇప్పటికే మిగిలిన రైతులు కూడా పూర్తి చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో లాగ కాకుండా పంట నష్టపోయిన వెంటనే పరిహారం అందిస్తున్నారని, అలాగే దాదాపు గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని పంటలకు ఇన్సురెన్స్ సౌకర్యంకూడా ప్రభుత్వం కల్పించిందని, రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ తాము పంట సాగు చేసిన వివరాలను వ్యవసాయ సిబ్బందికి అందించాలన్నారు. అనంతరం ఏఓ చిన్నమ్మ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా వేరుశనగ విస్తీర్ణం తగ్గి పత్తి విస్తీర్ణం పెరిగిందన్నారు. నిత్యం వ్యవసాయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన సలహాలు, సూచనలు అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రబి సీజన్‌కు విత్తన పంపిణీకి కావాల్సిన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచుతామన్నారు. అలాగే ఎమ్మార్వో ఈశ్వరమ్మ మాట్లాడుతూ.. రైతులకు 8వ విడత భూ పంపిణీ కార్యక్రమంలో వారు ఇచ్చిన అర్జీలను పరిశీలిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఉమాశంకరమ్మ, ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్, మత్స్యశాఖ అధికారి పక్కీరప్ప, పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, అన్ని గ్రామాల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

ప్రసంగిస్తున్న ఏఓ చిన్నమ్మ

రైతులకు సకాలంలో స్పందించండి..ఎంపిపి సునీత

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతులకు సకాలంలో సమాచారం అందజేయా లని ఎంపిపి సునీత అన్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్ర ంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయ మండలి అధ్యక్షులు పెద్దకొండయ్య అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు వ్యవసాయ సిబ్బంది రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉండి రైతుల పంట పొలాలను సందర్శించి ఎప్పటి కపుడు సలహాలు,సూచనలు తెలియజే యాలన్నారు.రైతులకు కావలసిన ఎరువులు, రసాయనిక మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనం తరం వ్యవసాయ మండలి అధ్యక్షులు పెద్దకొండయ్య మాట్లడుతు రైతులకు సబ్సిడీ పై వ్యక్తిగత ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలు అందజేయాలన్నారు. జడ్పిటీసీ నీలం భాస్కర్ మాట్లడుతు రైతులందరు ఈ-క్రాప్ బుకింగ్ సకాలంలో తప్పని సరిగ చేయించుకోవాలి.మండలంలో ఇంకా ఎవరైయిన ఉంటే ఇకేవైసి చేయించు కోవాలన్నారు.1962 సంచార పశు ఆరోగ్య సేవలు గురించి రైతులకు తెలియజేయాలన్నారు.వరినాట్లు యంత్రలు సబ్సిడితో అందజేయాల న్నారు. ఉద్యానశాఖ ద్వారా ఇచ్చే ప్యాక్ హౌస్‌ల సబ్సిడిని పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సింగిల్ విండో అధ్యక్షులు గువ్వల పెద్దవెంకటరెడ్డి,మండల వ్యవసాయశాఖ అధికారి శ్యామ్ సుందర్‌రెడ్డి పశు వైద్యాదికారి పెద్దన్న,ఉద్యానశాఖ అదికారి శైలజ,పట్టుశాఖ అదికారి శివప్రసాద్,ఎలక్రికల్ ఇంజనీర్ ప్రతాఫ్, మైక్రోఇరిగేషన్ అధికారి హరిత వ్యవసాయ మండలి సభ్యలు తదితిరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిదులు

అర్హులైన రైతులు రైతు భరోసాకు కొత్తగా పేర్లు నమోదు చేసుకొండి

ఆత్మకూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంకు ఏ,పి సీడ్స్ ప్రత్యేక అధికారులు ధనలక్ష్మి, రామాంజినేయులు హాజరైన్నారు.ఈ సందర్భంగా అధికారులు రైతులతో ఈ- క్రాప్ బుకింగ్ గురించి చర్చించడం జరిగిందని,రైతు సోదరులందరు తమ పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు.రైతులు టమోటా ప్రాసెసింగ్ యూనిట్, ట్రాక్టర్లు,ఫ రిలైజర్లు, వ్యక్తిగత పరికరాలు సబ్సిడీ ద్వారా అందించాలని అధికారులను కోరడం జరిగింది.కొత్తగా పట్టాదారు పాసుబుక్క వచ్చిన రైతులు, అర్హులైన రైతులు రైతు భరోసాకి అప్లై చేసుకో వాలని రైతు లకు తెలియజేశారు. అప్లై చేసుకొనే రైతులు ఆధార్ జిరాక్స్,1బి జిరాక్స్, తీసుకొని సమీప రైతు భరోసా కేంద్రంలో సంప్రదించ వలెనని తెలియ జేశారు. ఈ కార్యాక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర ప్రసాద్, మండల వ్యవసాయ సలహా మండలి ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, యంపిపి హేమలత, ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి, ఏఏబి సభ్యులు తహశీల్దార్ నాగభూషణ, యంపిడిఓ శివశంకర్,ఏఈ శ్రీధర్, ఏఈఓలు సుజిత, విజయకుమార్, ఆర్‌బికె ఇంచార్జ్ భాగ్యలక్ష్మి,శోభరాణి పాల్గొన్నారు.

సమావేశం రైతులకు సూచనలు చేస్తున్న అధికారులు

విద్యార్థి మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్09ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండల రాచనపల్లి గ్రామ పంచాయితీకి చెందిన చాకలి బాబు కుమారుడు గురువారం ఆటోలో నుంచి పడి మృతి చెందడంతో విద్యార్థి మృతి చెందిన విషయంను పార్టీ నాయ కుల ద్వారా తెలుసుకు న్న టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనా రాయణ ,వైకాపా నాయకుడు వై.రామకృష్ణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి విద్యార్థి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారుకుటుంబసభ్యులను పరామర్శించి,కుటుంబ సభ్యులకు అండగా ఉంట మని కుటుంబా సభ్యులకు భరోసా కలిపించారు. విద్యార్థి ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుని కోరుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో రవి,గోపాల్, తదితరులు పాల్గొన్ని నివాళ్ళుర్పించారు.

విద్యార్థి మృతదేహాన్ని పరిశీలిస్తున్న,టిడిపి, వైకాపా నాయకులు

డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ 27 సర్వసభ్య సమావేశం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం డిస్ట్రిక్ట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ 27 సర్వసభ్య సమావేశం శుక్రవారం ఫెయిత్‌చర్చ్‌లో జిల్లా అధ్యక్షులు రెవ రెడ్డి వారి నెహ మ్యానాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్య క్షులుగా జాయింట్ కార్యదర్శి రెవవి మనష్షే రెవరెండ్ కృపా దాస్ ప్రార్థనతో ప్రారంభించారు. దైవ సేవకులు పాటలు పాడి దేవుని స్తుతించగా పాస్టర్ శ్యామ్ సుందర్ ఆరాధన జరిగించారు. రెవరెండ్ పిడిఎస్ జె బెన్హర్ ఇర్మియా 3:15 నాకిష్టమైన కాపరులను మీకు నియమింతును, వారు జ్ఞానముతోను వివేకము తోను మిమ్ము నేలుదురు, మూల విఖ్యముగా ప్రతి దైవసేవకుడు పరిశుద్ధము గాను, సాక్షజగాను సంపూర్ణ సేవకునిగా ఇతర సేవకులతో ఏకత్వం కలిగి దేవుడు తనకు అప్పగించిన విశ్వాసులకు ముందు మాదిరిగా నడవలసిన బాధ్యత కలిగి ఆత్మీయ ఆహారమును అందించవలసిన వారిగా ఉండాలని బోధించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముఖ్యమంత్రి చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యాక్రమాల గురించి వివరించారు. నవరత్నాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబం గడపను తాకుతున్నాయని, ప్రత్యేకంగా దేశంలో మొదటి సారి క్రైస్తవ

06ATP09.qxd:06ATP09.qxd 10/09/22 11:35 PM Page 1

మీరు మా రక్తం కళ్ల చూసినా..మా లక్ష్యం పేదలకు అన్నం పెట్టడమే

- అన్న క్యాంటీన్ల ద్వారా ఎందరో పేదలు కడుపు నింపుకుంటున్నారు..అడ్డుకోవడం రాక్షసత్వం
- గోరంట్ల బస్టాండ్‌లో ఒక్కరోజు అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానంలో టిడిపి శ్రేణులు
- పేదలకు అన్నం వడ్డించిన పార్థసారథి..ప్రభుత్వ తీరుపై మండిపాటు

గోరంట్ల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

దివంగతనేత నందమూరి తారకరామారావు పేరిట గత ప్రభుత్వ హయా ంలో పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్లను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాగానే ఆ క్యాంటీన్లను నిర్వీర్య ం చేశారని ప్రస్తుతం పేదల ఆకలి బాధలు తీర్చేందుకు టిడిపి శ్రేణులు ముందుకు వచ్చి క్యాంటీన్లు ఏర్పాటు చేసి కడుపు నింపుతుంటే వైసిపి శ్రేణులే దాడులకు దిగడం ఆపై వారే టిడిపి వారిపై కేసులు నమోదు చేయడం వంటి రాక్షసత్వాన్ని చూపుతున్నారని మా లక్ష్యం పేదలకు అన్నం పట్టడమేనని పెనుకొం డ మాజీ ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. అన్న క్యాంటీన్ ద్వారా ఒక్కరోజు పేదలకు అన్నం పెట్టే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఈ కార య్రక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి ముఖ్యఅ తిథిగా హాజర య్యారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, కొత్తపల్లి నరసింహులు, మండల కన్వీనర్ పులేరు సోమశేఖర్, గిరిధర్‌గౌడ్, అజంతు ల్లా, మాజీ జెడ్‌పిటిసి గోపాల్‌రెడ్డి, ఉమర్‌ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మల్లాపల్లి వెంకటరెడ్డి, బెల్లాలచెరువు చంద్ర, ఈశ్వర్‌రాయల్, బాలకృష్ణచౌదరి, సర్పంచు నరసింహమూర్తి, రాజారెడ్డి, తదితరులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి కార్యక్రమంలో ప్రారంభంలో భాగంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార య్రక్రమంలో పేదలకు అన్నం వడ్డించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మారినా పేదలకు న్యాయం చేకూర్చే పథకాలను కొత్త ప్రభుత్వాలు అమలు చేయాలనేది ఆనవాయితీ అని ఈ రాష్ట్ర ంలో ఆ ఆనవాయితీని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తుంగలో తొక్కారని అదే తమిళనాడులో నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భోజనం క్యాంటీన్లను ఈ ప్రభుత ్వం సైతం అమలు చేస్తోందని గుర్తు చేశారు. పేదలకు ఎంతో ఉపయోగపడే అన్న క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం ఎలాగు చేపట్టకపోవడంతో టిడిపి శ్రేణులు చందాల రూపంలో డబ్బు ప్రోగు చేసి అన్నదానం చేస్తే ఓర్వలేని వైసిపి శ్రేణులు ఏకంగా దాడులకు దిగుతూ అన్నదాన క్యాంటీన్లను ధ ్వంసం చేయడం రాక్షసత్వం కాదా అని ప్రశ్నించారు. అయితే మీరు మా రక్తం కళ్ల చూసినా మా లక్ష్యం మాత్రం పేదలకు అన్నం పట్టడమేనని ప్రతి మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమాలు పార్టీ ఆదేశాల మేరకు చేపడతామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో అధికారపార్టీ తీరుపై వ్యతిరేకత మొదలుకావడంతో అది జీర్ణించు కోలేక ప్రతిపక్షాలపై బెదిరి ంపులు, అక్రమ కేసులు నమోదు చేయడానికి, దాడులకు పాల్పడు తున్నా రని ఇది సరైందికాదని ఆయన హితవు పలికారు. ఈ కార య్రక్రమంలో రంగ నాయకులు, అమ్మీబాయి, వాల్మీకి సోమశేఖర్, రెడ్డప్ప, రామచంద్ర, కలగేరి గంగిరెడ్డి, కమ్మవారిపల్లి శేఖర్, వెంకటేష్, భూపాల్‌రెడ్డి, రవి, భరత్, చలమ య్యగారిపల్లి రామచంద్రారెడ్డి, ప్రభాకర్, నరసురాం, సన్నా, మల్లికార్జున, రాజు, కిషోర్‌రాయల్, చంద్రప్ప, మాజీ ఉపసర్పంచు సుబ్బరా యుడు, ప్రకాష్, ఆదినారాయణ, మేకల జయరాం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బికె

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పార్థసారథి

వ్యవసాయ గణాంకాలతోనే సంక్షేమ ప్రణాళికలు - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ళకు ఒకసారి నిర్వహించే వ్యవసాయ గణాకాల ద్వారానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల అమలుకు ప్రణాళి కలు రూపొందిస్తాయనిజిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ముఖ్యప్రణాళికాధికారి కార్యాలయము నందు 11వ ప్రప ంచ వ్యవసాయ గణనపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యప్రణాళికా అధికారి కె.విజయ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ పాం దురంగడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, డిసెంబర్ 31 నాటికి మొదటి దశ వ్యవసాయ గణాంకాలను పూర్తి చేసేందు కు రెవెన్యూ అధికారులు సమాయత్తం కావాలని, అగ్రికల్చర్ సెస్‌ను ఇస్తున్న జిల్లా స్థాయి శిక్షణా తగరతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి డేటా సిద్ధంగా ఉంచుకోవాలని, మొదటి దశలో గ్రామంలో అన్ని సర్వే, సబ్‌డివిజన్‌లో కమతం, హక్కుదారులు, కౌలు రైతుల వివరాలతో పాటు కుల లింగ సమాచారం సేకరించాలన్నారు. రెండవ దశలో ప్రభుత్వం నిర్ణయించిన 20 శాతం గ్రామాల్లో పంట వివరాలు, నీటివసతి, కమతం వర్గీకరణ చేయాలన్నారు. మూడవ దశలో అన్ని సర్వే, సబ్ డివిజన్‌లలో పంట దిగుబడికి అయ్యే మొత్తం ఖర్చు నికర వ్యవసాయ ఉత్పత్తిని తెలుసుకోవాలన్నారు. రెవెన్యూ గ్రామంలోని గ్రామ రెవెన్యూ అధికా రుల్ని ఎన్యుమరేటం ్గాను, మండల సహాయ గణాంక అధికారి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లను పర్యవేక్షకులుగాను, మండల తహశీల్దార్‌ల పర్యవేక్షణలో ఈ గణన జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రా మాలలోను చిన్న, మధ్య, అధిక తహ సాగు కమతాల వివ రాలుసేకరించనున్నట్లు తెలియ జేశారు. ప్రతి సో మవారం స్పందన కార్యక్ర మం నందు పై కార్యక్ర మా లకు సంబంధించిన వివరా లను వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్‌లకు తెలియజేయడం జరుగు తుందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో కార్యాలయ గణాంక అధికారులు, జిల్లా డివిజన్, ఉప మండల గణాంక అదికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ఎక్కడో కూర్చొని పేదల జీవితాలను శాశించాలని చూస్తే ఊరుకోం..!

- పీఏబీఆర్ మధ్యలో ఇరిగేషన్ మునుకలోవున్న గుట్టలో పట్టాలివ్వాలనుకోవడమేంటి ? - ఊళ్లో చాటింపు వేస్తే తమ పని అయిపోయిందని అధికారులు భావిస్తుండటం బాధాకరం - గ్రామంలో పట్టాలు ఫైనలైజ్ చేయకుంటే ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తెస్తాం - మైలారంపల్లి గ్రామంలో మీడియాతో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ - ఆర్డీఓ, తహశీల్దార్‌లతో కలిసి తాను ఇచ్చిన భూమి, ప్రభుత్వం పట్టాలిస్తామంటున్న భూముల పరిశీలన

ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఎక్కడో కూర్చొని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డో లేదా అధికార పార్టీ నాయకులో పేదల జీవితాలను శాశించాలనుకుంటే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పీఏబీఆర్ ముంపు గ్రామమైన మైలారంపల్లిలో శుక్రవారం పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఆర్డీఓ జె.రవీంద్ర, తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్యలతో కలిసి తాను గ్రామస్థులకు రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన కుటుంబ సొంత భూమి లో లబ్దిదారులతో సమావేశం నిర్వహించగా తాము ఇక్కడే ఇళ్లు క ట్టుకుంటామని తమకు పొజీషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలని లబ్దిదా రులు అధికారులను ముక్తక ంఠంతో డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పాఠశాల వెనుకగల ప్రభుత్వ భూమిని, దానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ పీఏబీఆర్ ముంపు గ్రామమైన మైలారం పల్లికు సంబంధించి బాధితులకు ప్రభుత్వం చూపాల్సిన ఇంటి పట్టాలను ఇప్పటి వరకు చూపక పోవడం బాధాకరమన్నారు. ప్రత్యా మ్నాయం లేని పరిస్థితుల్లో తన కుటుం బానికి సంబంధించిన భూమి ఎత్తైన ప్రాంతంలో ఉంటే గ్రామస్థులు ఎంపిక చేసుకొని ఇదే కావాలని పట్టుబట్ట డంతో వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. అక్కడే లబ్దిదారులు ఇళ్లు కట్టుకోవాలను కుంటుంటే ప్రభుత్వం వారికి పొజీషన్ సర్టిఫికేట్ జారీ చేయాలని స్థల దాతగా వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామని మేము చెబుతుండగా మా ఆధీనంలో ఉందని లబ్దిదారులు చెబుతుంటే అధికారులు మాత్రం మేము పోజీషన్ సర్టిఫికేట్లు ఇవ్వమని రూల్స్ చెబుతున్నారని విమర్శించారు. విశ్వేశ్వరరెడ్డో, అధికార పార్టీ నేతలో పేదలకు పట్టాలి వ్వకూడదని అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. పీఏబీఆర్ మధ్యలో ఉన్నటువంటి ఇరిగేషన్ మునకలో ఉన్నటువంటి గుట్టలో పట్టాలి వ్వాలని శాశిస్తున్నా రన్నా రు. మోన్న తెల్లవారు జామున 2 గంటలకు పీఏబీ ఆర్ ముంపు పెరుగడం మొదలు పెడితే ఏ ఒక్క అధికారీ గ్రామంవైపు తిరిగి చూడలే దని అదృష్టం కొద్ది గ్రామానికి చెందిన యువకులు, టీడీపీ శ్రేణులు కలిసి ట్రాకర్టు పెట్టి తల్లిపిల్ల కుటుంబాలను సామాన్ల తోసహా తెల్లవారేలోపే ఒడ్డుకు చేర్చా రన్నారు. అధికారులను అడిగే మేము ముందే ప్రకటించాం, చాటింపు వేయించా మని అంటున్నారని కేవలం చాటింపు వేయడం ద్వారా తమ బాధ్యత అయి పోయిందనే యంత్రాంగం ఇవాల ఉండటం బాధాకర మన్నారు. నేటికీ ముంపు బాధితులు ఎక్కడుం డాలో కూడా ప్రత్యామ్నాయం చూపలే దని దీంతో స్కూల్లో, సురక్షితమైన కుటుంబాల్లో కొందరిని పెట్టి బసను ఏర్పాటు చేశాం. ఇంత నిర్లక్ష్య ధోరణిను తొలిసారి చూడటం జరుగుతోందని ఇది బాధాకరమైన విషయమని కచ్చితంగా ముంపు బాధితులకు పట్టాలపై వెంటనే తుది అధికారులు నిర్ణయం తీసుకోకపోతే ప్రత్యక్ష కార్యచరణ ప్రణాళికతో ముందుకెళతామన్నారు.

ఎమ్మెల్యే ప్రతిపాదనలను పరిశీలించి త్వరలోనే చర్యలు : కాగా పట్టాల విషయమై గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర మీడియాతో మాట్లాడారు. నిరవధిక వర్షాలు, పీఏబీఆర్ డ్యామ్ నుండి నీరు వదలడంవల్ల ముంపు బాధితలను చూడటానికి వచ్చామని వారికి స్థలాలు కేటాయించే విషయంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పలు ప్రతిపదానలు చేస్తూ స్థలాన్ని చూపించడం జరిగిందని వాటిని పరిశీలించి త్వరలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉరవకొండ తహశీల్దార్ ఎస్.బ్రహ్మయ్య, ఆర్ఐ మంజుల, వీఆర్ఓ అంజలి, గ్రామ సర్వేయర్ తదితరులు ఉన్నారు.

తాను ఇంటిస్థలాలు పంచిన స్థలంలో లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

పాఠశాల వెనుకగల స్థలంలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీఓ, తహశీల్దార్ తదితరులు

రిటైర్డ్ సిఐ అబ్దుల్ ఖాదర్ ఆకస్మిక మృతి

- నివాళులు అర్పించిన జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ, నదీమ్, అనంత

అనంతపురం , సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం కోవూరు నగర్‌లో నివసించే ఖాజీ అబ్దుల్ ఖాదర్ (90) శుక్రవారం ఆకస్మికంగా మరణిం చారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. రెండేళ్ల కిందట భార్య మరణించగా, ఇప్పుడు ఖాదర్ తుదిశ్వాస వదిలారు. కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేసిన ఖాదర్ అంకితభావ ంతో పనిచేసి, పోలీసు అధికారులతోపాటు అందరితోనూ శభాష్ అనిపించుకున్నారు. దశల వారీగాఎదిగిన సిఐ అయ్యారు. వందలాది అవార్డులు, రివార్డులు అందుకున్న ఆయన సంద్యాల సీఐగా పనిచేసిన కాలంలో ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. పోలీసు మాన్యువల్‌ను అసువుగా చప్పే ఆయన్ను పోలీస్ శృాఖలో అందరూ ఏపిపిఎం ఖాదర్‌గా పిలుచుకుంటారు. పాత తరం పోలీసులు ఎవరూ ఆయనను మర్చిపోరు. ఇప్పటికీ అనేక మంది సీనియర్ పోలీసు అధికారులు ఖాదర్ ఇంటికి వెళ్లి తమ సందేహాలు నివృత్తి చేసుకుంటుండేవారు. ఖాదర్ లేరన్న సమాచారం తెలిసిన వెంటనే జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఉర్దూ అకాడమి చైర్మన్ హిరియూరు నదీమ్ అహ్మద్, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్‌వసీం తదితరులు అక్కడికి చేరుకుని ఖాదర్ భౌతిక కాయాన్ని సందరి ్శంచి నివాళులు అర్పించారు. అదే విధంగా కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.

సిఐ అబ్దుల్ ఖాదర్ భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్, జడ్పి చైర్‌పర్సన్ తదితరులు

కంబదూరు చెరువును పరిశీలించి.. గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చిన మంత్రి ఉషాశ్రీ చరణ్

అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

ఇటీవల కురిసిన భారీ వర్షానికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు చెరువు పూర్తి స్థాయిలో నిండి మరువ పారడంతో శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ కంబదూరు వద్దకు చేరుకుని చెరువునుపరిశీలించి అండేపల్లి గ్రామ సమీపంలోని మరువ దగ్గర గంగపూజ చేసి గంగమ్మ తల్లికి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికా రులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించి, గంగమ్మకు హారతి ఇస్తున్న మంత్రిఉషాశ్రీచరణ్

పెన్నా నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయండి

- పెన్నహోబిళం బిడ్జీ కిందగల ఏటి గంగమ్మ ఆలయంవద్ద నదీ ప్రాంతంలో ఎవరినీ అనుమంతించొద్దు - కూడేరు మండలం కొర్రకోడులోని పీఏబీఆర్ డ్యాంను పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి

ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పెన్నా నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి సూచించారు. కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలోగల పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆ ర్)ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం డ్యాంలోవున్న నీటి మట్టం, పూర్తి సామర్థ్యం, డ్యాంలోకి వచ్చి చేరుతున్న వరద నీరు దిగువకు గేట్లు ద్వారా వెళుతున్న నీటి వివరాలను స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మిదేవితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఫక్కీరప్ప కాగినెల్లి మాట్లాడుతూ రిజర్వాయర్ నుండి గేట్లు ఎత్తడంవల్ల పెన్నా నదీ పరివాహక ప్రాంతంలోని సమీప పొలాల రైతులు, పశువులు అటు వైపుగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా పెన్నహ ోబిళం బిడ్జీ వద్ద ఉన్న ఏటి గంగమ్మ దేవాలయంవద్ద నదీ ప్రాంతంలో ఎవర్నీ అనుమంతించకుండా బందోబస్తు చేపట్టా లన్నారు. రిజర్వాయర్‌లో అధికంగా నీరు చేరడంతో ముంపునకు గురైన మైలారంపల్లి గ్రామస్థులను సురక్షిత ప్రాంతంలోకి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్ సిబ్బంది ఉన్నారు.

పీఏబీఆర్ డ్యాంను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి దృశ్యాలు

రైతుల సంక్షేమాన్ని పాటుపడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి

- బిఎన్ఎఫ్ డిపిఎం లక్ష్మానాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ క్రిష్ణానాయక్

పామిడి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త

రైతుల సంక్షేమానికి పాటుపడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని బిఎన్ఎఫ్ డిపిఎం లక్ష్మా నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ క్రిష్ణానాయక్ ఆదే శించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం మండల వ్యవ సాయ సలహామండలి సమావేశాన్ని నిర్వహిం చారు. ఆర్బీకేల ద్వార ఎరు వులు, సబ్సీడి పత్తి విత్తనాలు, డ్రిప్ పరికరాల పంపిణీ, సమస్యాత్మక భూ ముల క్రమబద్ధీకరణ, పాడిపరిశ్రమ వృద్ధి, భూములు సారవంత మవు టకు, పశువులను పంపిణీ చేయాలన్నారు. ఈ-క్రాప్ బుకింగ్, పిఎం కిసాన్ ఈ- కేవైసీ, డ్రోన్లు, వ్యవసాయ సలహాలు, పొలంబడి, పంటల క్షేత్ర ప్రదర్శన వివిధ అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సునీతా బాయి, వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ట్రాన్స్-కో ఏఈ మధుసూదన్, ఎంపీపీ భోగాతి మురళీమోహ న్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభారాణి, ఏఈఓలు శ్రీనివాసరావు, శివరాజ్, రైతులు పాల్గొన్నారు.

వివిధ అంశాలపై చర్చిస్తున్న వ్యవసాయ సలహామండలి సభ్యులు

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సామాజిక సేవలు అభినందనీయం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మలబార్‌గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ వ్యాపార దృక్పథంతోపాటు సామా జిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్న సేవలు అభినం దనీయమని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. నగరంలోని మలబార్‌గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్‌లో శుక్రవారం సిల్వర్ షోను ప్రారంభించారు. కార్యక్రమానికి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ డిప్యూటీ మేయర్ వాసంతి సాహి త్యలు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. మలబార్‌గోల్డ్ అండ్ డైమండ్ షోరూమ్ లో సరసమైన ధరలతో సిల్వర్ ఆభరణాలను సరికొత్త హంగులతో నూతన డిజైన్లతో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. అంతేకాకుండా డిస్కౌంట్లు కూడా అందిస్తుండటం వల్ల విని యోగ దారులకు మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో షోరూమ్ హెడ్ వహాబ్‌తోపాటు మేనేజర్ మల్లికార్జునరెడ్డి, మార్కెటింగ్ టీం సభ్యులు సురేష్, నిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మలబార్‌గోల్డ్‌లో సిల్వర్ షోను ప్రారంభిస్తున్న జడ్పి చైర్మన్

వర్షాల కారణంగా ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడిన కుటుంబాలకు నిత్యావసర సరుకులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అనంతపురం ఆర్డిఓ కార్యాల యా న్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆర్డిఓ కార్యాలయం సిబ్బందితో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా కొడిమిలో వర్షాల కారణంగా ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులుపడిన కుటుంబాలకు జాయింట్‌కలెక్టర్; ఆర్డిఓ మధుసూధన్, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొ న్నారు. అనంతరం అనంతపురంరూరల్ మండల పూలకుంట గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు ఎం.చిన్నగంగన్న కటుంబాన్ని జాయి ంట్ కలెక్టర్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం న ఉంచి అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని కుటుంబ సబ్యులకు తెలిపారు. అదే విధంగాపిల్లకు ముందస్తు విద్య కోసం ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అక్కడే ఉన్న సిబ్బందికి సిసిఆర్సి కార్డ్ నమోదు చయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రభు త్వం నుంచి ఆర్థిక సహాయం సుమారు రూ.7లక్షల రూపాయలు అందిం చినట్లు రైతు ఎం.చిన్నగంగన్న భార్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేస్తున్న జెసి కేతన్‌గార్గ్

ఎంపిఆర్ డ్యాంను సందర్శించిన జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ

గార్లదిన్నె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని మిడ్ పెన్నార్ రిజర్వాయర్‌ను అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ఇతర శాఖల అధికారులతో కలిసి రిజర్వా యర్‌ను సందర్శించి డ్యాం నీటి ప్రాముఖ్యతను ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న టువంటి వర్షాల ద్వారా ఇన్స్లోయింగ్ డ్యాం నుంచి ఔట్‌ఫ్లోయింగ్ సామర్థ్యా లను డ్యాం అధికారులతో సమాచారం తెలుసుకుని నది పరివాహక ప్రాంతం లో ఉన్నటువంటి పలు గ్రామల ప్రజలు పశువులు కాపర్లు గొర్రెల కాపర్లు ఎప్పటి కప్పుడు అప్రమత్తతో ఉండి ఇలాంటి ఇబ్బందులు ఎవరైనా అధికారులకు సమాచారాన్ని వెంటనే తెలియజేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టడానికి అధికారులు అన్ని విధాలా సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే నదీ పరివాహక ప్రాంతాలకు ఎవరు వెళ్లరాదని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనకచర్ల సర్పంచి బచ్చలన్న, ఎంపిడిఓ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డ్యాంను పరిశీలిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

మేయర్ కమిషనర్‌తో పాతూరు మార్కెట్ షాపు యజమానులు బేటి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం , సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంనగరంలోని పాతూరు మున్సిపల్ షాపుల రూమ్ యజమానులు శుక్రవారం అనంపతురం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మహ్మ ద్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మిలను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ప్రస్తుతం షాపు రూములు పరిమితి కాలం చెల్లినందున వాటిని పునర్నిర్మిణం చేసి ఎవరి షాపు రూమ్ వారికి ఇచ్చేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎకెఎస్ ఫయాజ్ ఆధ్వర్యంలో షాపు ఓనర్లు అందరూ మేయర్, కమిషనర్‌లకు విన్నవించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్లు తగిన విధంగాచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మనబడి నాడు నేడు కింద అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

పెనుకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలోని తోటగెర జడ్పి సెంట్రల్ హైస్కూల్‌లో మన బడి నాడు నేడు పథకం కింద 1.26 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అదనపు గదులకు ఎమ్మెల్యే శంకర్ నారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. జగనన్న ప్రభుత్వం పాఠశాలలో అభి వృద్ధిలో భాగంగా నాడు-నేడు పథకం ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ పాఠశాలల మాదిరిగా రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత పిల్లల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కుమార్ ఫరూక్, వైస్ చ